సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

- మరోసారి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- తొమ్మిదేండ్లలో మారిన పరకాల రూపురేఖలు
- అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 27: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని, గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో నడికూడ మండలకేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం చల్లా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ వైపు దేశ ప్రజలు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో విపక్షాల్లో గుబులు మొదలైందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, మరోసారి రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో పరకాల ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన తొమ్మిదేండ్లలో పట్టణ రూపురేఖలు మారాయని, అభివృద్ధిలో ముందువరుసలో ఉందన్నారు. పరకాల గడ్డపై బీఆర్ఎస్ జెండా మరోసారి ఎగరడం ఖాయమన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలే కాదు.. మరో 60 గ్యారెంటీలు ఇచ్చినా తెలంగాణలో అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరిన వారిలో కిన్నెర కుమారస్వామి, సీహెచ్ రాజ్‌కుమార్, రాజు, రెడ్డి రవీందర్, కిన్నెర రాజు, సీహెచ్ వెంకటేశ్వర్లు, జంగిలి శ్రీకాంత్, కిన్నెర సూరయ్య, గోనెల శ్రీను, ఆకుల కల్యాణ్, కిన్నెర నాగరాజు, తాళ్ల సమ్మయ్య, ఈర్ల సమ్మయ్య, కిన్నెర సారయ్య, గోడిశాల రామకృష్ణ, కిన్నెర దేవేందర్, సంపత్, కేశవ్, ఆలేటి సుభాష్, అల్లి పరమేశ్, గోపగాని రాజు, తాళ్ల సమ్మయ్య, కుక్కల రమేశ్, రావుల రాజు, తాళ్ల రాజు, ఈర్ల మధుకర్, బుర్ర శ్రీను, రాజు, జగన్నాథుల జంపయ్య, బోగిని రాజయ్యతోపాటు మరో 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఉపసర్పంచ్ కిన్నెర మణి, నాయకులు ఊర సతీశ్‌రావు, వీర్ల మధుకర్ పాల్గొన్నారు.

విపక్షాల మాటలు నమ్మేస్థితిలో లేరు..

సంగెం: యువతీ యువకులు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మేస్థితిలో లేరని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని జాటోత్‌తండా నుంచి కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువకులు హనుమకొండలోని చల్లా నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఆహ్వానించి మాట్లాడారు. పదేళ్లకు ముందు తెలంగాణ ప్రాంతం ఎలా ఉండేదో... ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో ఎంత అభివృద్ధి చెందిందో యువత ఆలోచించాలని కోరారు. ఏళ్లతరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్, దశాబ్దకాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఎద్దేవా చేశారు. ఆ పార్టీలను నమ్మొద్దని, గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రతిపక్ష నేతలను నిలదీయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వీరే..

బీజేపీ గ్రామ అధ్యక్షుడు జాటోత్ అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు జాటోత్ రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వెంకన్న, నాయకులు జాటోత్ సుధాకర్, రాజ్‌కుమార్, వంశీ, ప్రవీణ్, నాగరాజు, వెంకటేశ్, సాయికుమార్, రాకేశ్, ఈరు, భిక్షపతి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల ప్రచార కార్యదర్శి రాజేశ్, గ్రామ యూత్ అధ్యక్షుడు జాటోత్ రామ్మూర్తి, లోకేశ్, వెంకటేశ్, మహేశ్, కేతన్, ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వెంటే ఉంటాం..

- ఎమ్మెల్యే నన్నపునేనికి సంపూర్ణ మద్దతు
- తూర్పులో బీఆర్ఎస్‌లోకి వస్తున్న ఇతర పార్టీల నేతలు
- ఎమ్మెల్యే వెంటే ఉంటామంటున్న మత సంఘాల పెద్దలు
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

గిర్మాజీపేట: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

గిర్మాజీపేట, అక్టోబర్ 27: వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతుండడంతో రోజురోజుకూ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మద్దతు పెరుగుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని 20వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిమ్మని సంతోష్, డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 30 మంది శివనగర్‌లో ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ సర్కారు వెంటే తామంతా ఉంటామని, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నరేందర్‌ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి..

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో తూర్పు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే నరేందర్ హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తూర్పులో మరోసారి గులాబీ జెండాను ఎగురవేసి, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయ్యేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్న, వంశీకృష్ణ, సోమాజీ నరేశ్, లడ్డు శేఖర్, హరీశ్, శివ, రాజేశ్, భరత్, రవి, శ్రీనివాస్, వినయ్, వంశీ, యుగంధర్, సల్మాన్, సాహిల్, ఇస్మాయిల్, ఇబ్రహీం, గౌస్‌పాషా, పుర్ఖాన్, ఆమన్, ఉస్మాన్, యాసిన్, ఇషాంక్, ససర్, అఫ్రోజ్, చోటు, రెహమాన్ పాల్గొన్నారు. అలాగే, ఎన్నికల ప్రచారం కోసం వినియోగించే ప్రచార రథాలను ఎమ్మెల్యే నరేందర్ జెండా ఊపి ప్రారంభించారు.

నన్నపునేనికి మైనార్టీల మద్దతు

పోచమ్మమైదాన్: వరంగల్ 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్‌కాలనీ, మైనార్టీ కాలనీలో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం పర్యటించారు. కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్ ఆధ్వర్యంలో మైనార్టీ కాలనీలోని పలువురు పెద్దలను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మసీదు మతపెద్దలు, మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేకు మద్దతు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్, అధ్యక్షుడు సోల రాజు గణపతి, కార్యదర్శి కాశెట్టి వేణు, కాలనీ కమిటీ సభ్యులు మోసిన్, ఖాజామియా, గౌస్, యాకూబ్, అష్జల్, అక్బర్ పాల్గొన్నారు.

గ్యాల్మీ వేడుకల్లో ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ఖాదరియా మసీదులో గార్మీ వేడుకలకు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

- బీఆర్ఎస్ సర్కారుతోనే అన్ని వర్గాలకు న్యాయం
- కారు గుర్తుకు ఓటేస్తేనే ప్రగతి పరుగులు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్
- పెద్దిరెడ్డితో కలిసి వెన్నంపల్లి మత్స్యగిరీంద్రస్వామి
- ఆలయంలో పూజలు

వెన్నంపల్లిలో మాట్లాడుతున్న సతీస్‌కుమార్

సైదాపూర్, అక్టోబర్ 27: తొమ్మిదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని వెన్నంపల్లి స్వయంభూ మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో మాజీమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెన్నంపల్లి, లస్మన్నపల్లి, ఆరెపల్లి, సోమారం, బూడిదపల్లి, గెర్రెపల్లి, పశికపల్లి, ఎక్లాస్‌పూర్, దుద్దనపల్లి తదితర గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఒగ్గుడోలు నృత్యాలు, డప్పు చప్పుళ్లతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మహిళలు కోలాటమాడారు. బతుకమ్మలతో ఆత్మీయ స్వాగతం పలికారు. సతీశ్‌కుమార్ నుదుట తిలకం దిద్ది ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టిన పనులను ఏకరువుపెట్టారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవలందించానని చెప్పారు. మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్పష్టంచేశారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచ్‌లు అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, చంద శ్రీనివాస్, కాయిత రాములు, ఆవునూరి పాపయ్య, పైడిమల్ల సుశీలాతిరుపతిగౌడ్, కొత్త రాజిరెడ్డి, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, బత్తుల కొమురయ్య, బొడిగ పద్మజా కొమురయ్య, బర్మావత్ అక్షయా శ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీ బద్దిపడిగ అనితా రవీందర్‌రెడ్డి, గుండేటి సునీతారాణి-జయకృష్ణ, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, దిశ కమిటీ సభ్యుడు ఓరుగంటి దేవేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తొమ్మిదేండ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారు. అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నారు. అర్హులందరికీ రైతుబంధు, రైతుబీమా, ఆసరా, సీఎంఆర్ఎఫ్ లాంటి పథకాలను చేరవేశారు. కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా రైతాంగానికి సాగునీరు, కరెంట్ ఇచ్చి కష్టాలు తీర్చారు. ప్రజలు ఆలోచించాలి. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగంకావద్దు. కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి.

– ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ మంత్రి

కేయూ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 27: కాకతీయ విశ్వవిద్యాలయ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు వారాల స్పోకెన్ ఇంగ్లిష్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సెంటర్ సంచాలకుడు డాక్టర్ ఆర్ మేఘనారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో స్పోకెన్ ఇంగ్లిష్‌తోపాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు రూ. 1000, ఇతరులు రూ. 1500 రుసుంతో ప్రవేశం పొందవచ్చనని తెలిపారు. వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT NARSAMPET

E.P.No. 85 of 2020
In O.S.No. 91 of 2014

Between:
A.P.Grameena Vikas Bank, Mandapally Branch, Warangal (D), Reptd.by its Manager
...Decree Holder

And
1) Ajmera Thirupathi, S/o PoolSingh, R/o Rajyathanda(V), Duggondi(M), Warangal(D).
2) Banothu Balaiah, S/o Rekya, R/o Rajyathanda(V), Duggondi(M), Warangal(D).
...Judgment Debtors

Please take Notices that in the above mentioned E.P the decree holder has applied for the sale of immovable property mortgaged by you. Hence you are hereby informed that on 10-11-2023 has been fixed for settling the terms of Proclamation of Sale. Hence, you have to appear in person or through an Advocate on 10-11-2023 at 10.30 a.m before the above mentioned Hon'ble court without fail. If you fail to appear on the said date and time, the matter will be decided exparte.

(By the order of the Hon'ble court)
Sd/- **GUNDA MUKTEESHWAR RAO, MOLUGURI RAJU,** Advocates,
H.No.8-3-72, old beet bazaar,
Warangal-506002. Cell: 9849391736

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Shaik Moulana, S/o. Karim, Age: 40 years, Occ: Private employee, R/o: H.No. 3-31, Rangaiahpally village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 3 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that the House with open place admeasuring to an extent of 276.27 Square yards or 230.99 Square meters, RCC ground floor building plinth area 380.04 Square feets, Iron sheets plinth area 337.37 Square feets, Bath Room plinth area 42.96 Square feets, bearing H.No. 3-31 (Assement No. 327), within the boundaries
North: House of SK. Sadhulla
South: 15-00 feets Road
East: House of SK. Kareem
West: 20-00 feets Road
Is situated Rangaiahpally village Bheemadevarapally mandal of Hanamakonda dist.
Date: 27-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866